.... నిపుణ పేజీల్లో ....
- కాంతి సంవత్సరం విలువ ఎంత?
- కాంతి శక్తిని ఏయే ప్రమాణాల్లో కొలుస్తారు?
- దేశంలో స్వర్ణనగరంగా ఏ ప్రాంతం ప్రసిద్ధి?
- హర్షుడి పాలనలో అమల్లో ఉన్న పన్నులు?
- నాలుగో బౌద్ధమండలి ఎక్కడ జరిగింది?

మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

## ఒలింపిక్స్‌లో క్రికెట్
- 2028 విశ్వక్రీడల్లో ప్రవేశం
- ఐవోసీ ఆమోదముద్ర
- టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు

వివరాలు 'ఆట'లో

శనివారం SATURDAY 14.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు:
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 110 ‖ వెల (Price) రూ.6.50

బతుకమ్మ శుభాకాంక్షలు

శనివారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-55. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం తిథి: అమావాస్య రాత్రి 11-25. నక్షత్రం: హస్త సాయంత్రం 4-23 వరకు. వర్జ్యం: రాత్రి 1-01 నుంచి రాత్రి 2-44 వరకు. రాహు-కాలం: ఉదయం 9-05 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-09 నుంచి ఉదయం 6-56 వరకు. అమృతకాలం: ఉదయం 9-50 నుంచి ఉదయం 11-35 వరకు. మహాలయ అమావాస్య (పెత్తర అమావాస్య).

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

60 ఏండ్ల ద్రోహ చరిత్ర 2



## సిరి సంపదల తెలంగాణకు కాంగ్రెస్ గ్రహణం
- పెద్దమనుషుల ఒప్పందం పేరుతో తెలంగాణకు ఉరి
- సొంత ఆస్తిలా రాసిచ్చేసిన నాటి కాంగ్రెస్ నేతలు
- ఒప్పందంలో రెండువైపులా కాంగ్రెస్ నాయకులే
- ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోని ఢిల్లీ కాంగ్రెస్
- సంపన్న తెలంగాణ ప్రాంతం రక్షణలు కోరే ఆధీన స్థితికి
- 2014 వరకూ తీరు మారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు

› 3






## 42 కోట్లు
### కాంగ్రెస్ నేత ఇంట్లో స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు
### ఓటుకు నోటు 2.0



కర్ణాటక రాజధాని బెంగళూరులో సుల్తాన్‌పాళ్య ప్రాంతంలోని ఆత్మానంద కాలనీలో ఉన్న కాంగ్రెస్ నేత, ఆ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, అంబికాపతికి చెందిన ఫ్లాట్‌లో ఐటీ అధికారులు జరిపిన సోదాల్లో గుట్టలకు గుట్టలుగా దొరికిన నోట్ల కట్టలు (ఇన్‌సెట్‌లో అంబికాపతి)

# కర్ణాటకలో కట్టల గుట్టలు
## చెన్నై మీదుగా హైదరాబాద్‌కు తరలించే ప్లాన్ — నోరు మెదపని కాంగ్రెస్

- అట్టపెట్టెల్లో 'స్కాంగ్రెస్' కోట్ల కట్టలు
- బెంగళూరులో కాంగ్రెస్ నేత ఇంట్లో 42 కోట్లు
- బెడ్‌రూమ్‌లో 23 బాక్సుల్లో అక్రమ సొమ్ము
- డబ్బు దొరికిన ఇల్లు కాంగ్రెస్ నేత అంబికాపతిది
- డిప్యూటీ సీఎం శివకుమార్ సన్నిహితుడాయన
- కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసమూర్తికి బావ
- తెలంగాణ ఎన్నికల్లో పంచేందుకేనని అనుమానం
- డబ్బంతా రూ.500 డినామినేషన్ నోట్ల కట్టలే
- తెలంగాణ ఎన్నికల కోసం కర్ణాటకలో వసూళ్లు!
- కాంట్రాక్టర్లు, షాపుల నుంచి కోట్లలో సమీకరణ
- బలవంతపు వసూళ్లపై కోడై కూస్తున్న మీడియా

స్కాంగ్రెస్ కరెన్సీ లీల బట్టబయలయ్యింది. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ తాను అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి కట్టలకొద్దీ డబ్బును తెలంగాణకు పారిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం రాత్రి బెంగళూరులో ఓ కాంగ్రెస్ నేత ఇంట్లో భారీ మొత్తంలో కరెన్సీ కట్టలు పట్టుబడ్డాయి. తెలంగాణలో ఓటర్లకు పంచేందుకు కాంగ్రెస్ ఆ డబ్బును సిద్ధం చేసిందని సమాచారం. వీటిని కర్ణాటక కాంగ్రెస్ పెద్దలు ఖండించకపోవటం గమనార్హం. మరో గంటలో హైదరాబాద్‌కు బయలుదేరాల్సిన సొమ్ము ఐటీ చేతికి చిక్కటంతో కాంగ్రెస్ నేతలు తేలుకుట్టిన దొంగల్లా గప్‌చుప్ అయిపోయారు.

**తెలంగాణ ఓటర్లారా తస్మాత్ జాగ్రత్త! కాంగ్రెస్‌కు ఓటేస్తిరా.. రేపు మన తెలంగాణ సంపద కూడా ఇలాగే కాంగ్రెస్ రాజకీయాల కోసం ఢిల్లీకి, ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం ఖాయం.**

› 2

## రాజస్థాన్‌లో 100 లాకర్లలో 500 కోట్లు?
- ఈ డబ్బంతా కాంగ్రెస్ నేతలదే
- లాకర్లు తెరిచే దాకా ధర్నా చేస్తా
- బీజేపీ ఎంపీ మీనా హెచ్చరిక

## మొత్తం రూ.1500 కోట్లు
### ఆ సొమ్మంతా తెలంగాణ ఎన్నికల కోసమే



› 2

- ఐటీ దాడుల్లో దొరికింది రూ.42 కోట్లే
- అక్కడున్నది 50 శాతం కమీషన్ ప్రభుత్వం
- దొడ్డిదారిన తెలంగాణకు కాంగ్రెస్ డబ్బులు
- ఎన్నికల్లో అడ్డదారులు హస్తం పార్టీ నైజం
- అభ్యర్థులను నిర్ణయించుకోలేని దుస్థితి వారిది
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మంత్రి హరీశ్‌రావు

